క్లుప్తంగా

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

పరకాల : పట్టణంలోని ఆర్టీసీ డిపో జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ గాంధీ, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నేడు (ఆదివారం) ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు పద్మశాలి సేవా సంఘం పరకాల అధ్యక్షుడు బాసాని దయాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై పద్మశాలి కులస్తుల ఐక్యతను చాటాలని ఆయన కోరారు. విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్



ఎల్కతుర్తి : సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన మారుపాక అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో మార్చి 31న జరిగిన రాష్ట్ర ప్రథమ మహాసభల్లో ఆయన్ను ఎన్నుకున్నారు.

టెన్త్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

ఐనవోలు : పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించాలని ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎఫ్‌ఎల్‌ఎన్, సీసీఈ మార్కులను నమోదు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మధ్యాహ్న భోజన బిల్లులు, స్కూల్ యూనిఫారాలు, తదితర అంశాలపై సూచనలు చేశారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీహర్షుడు, స్టాంగ్ టీచర్లు బ్రహ్మచారి, లింగారావు, మనోహర్‌రావు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరావు, కృష్ణమూర్తి, పరమేశ్వర్, సత్యనారాయణ, శ్రీనివాసరాజు, రాము, కిషన్, చంద్రమోహన్, సీఆర్‌పీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పరామర్శ



ఐనవోలు : మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన కట్కూరి కొమురయ్య, బోయినపల్లి వెంకటేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలను వారి ఇండ్లకు ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం వెళ్లి పరామర్శించారు. తొలుత మృతుల మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు, సర్పంచ్ కట్కూరి రాజమణి, నాయకులు బెన్‌సన్, పల్లకొండ సురేష్, సంపత్‌రావు, పిట్టల సుధీర్, భూపాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, అశోక్‌రావు, శ్రీనివాస్‌రావు, సింగారపు రాజు, సురేందర్, బర్ల శ్రవణ్, వేణు తదితరులున్నారు.

అక్కంపేటలో..

ఆత్మకూరు : మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన పెద్దబోయిన రాములు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, నాయకులు పర్వతగిరి రాజు, చిమ్మని దేవరాజు, బయ్య తిరుపతి, అలువాల రవి, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనంతో లక్ష్యసాధన

కాజీపేట అర్బన్ : అధ్యయనంతో లక్ష్య సాధన సులభమని మామునూరు పీటీసీ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న ఎస్సై, పీసీ, గ్రూప్-2 విద్యార్థులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంవీపీ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ప్రతిభ

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతున్న పి.మానస్విత.. గత నెల 18 నుంచి 24వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ బిలాస్‌పూర్‌లోని గురుగాస్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అనే అంశంపై చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబర్చగా ఆమెను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య, అధ్యాపకులు శనివారం అభినందించారు.

కిషన్‌రావును బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేయాలి

- ఆరె సంక్షేమ రైతు సంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు
- శవయాత్ర, 163వ నంబర్ జాతీయ రహదారిపై ధర్నా



దామెర : ధర్నా చేస్తున్న ఆరె సంక్షేమ, రైతు సంఘాల నాయకులు, కులస్తులు

దామెర : ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీపై దాడి చేయించిన ఆగ్రోస్ మాజీ చైర్మన్ లింగంపెల్లి కిషన్‌రావును బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేసి చట్టపరంగా శిక్షించాలని ఆరె సంక్షేమ రైతు సంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఊరుగొండలోని 163వ నంబర్ జాతీయ రహదారిపై శనివారం లింగంపల్లి కిషన్‌రావు శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా నిర్వహించారు. దీంతో సుమారు గంటపాటు వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ముత్యం రాజేందర్ అక్కడకు చేరుకుని ఆందోళనకారులకు సర్దిచెప్పి పంపించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చందర్‌రావు మాట్లాడారు. మార్చి 27న హైదరాబాద్‌లోని శివాజీ నివాసంలో ఉండగా కిషన్‌రావు కొడుకులు, అనుచరులు కర్రలు, రాడ్లతో దాడి చేశారని చెప్పారు. శివాజీకి రెండు కాళ్లు, రెండు చేతులతోపాటు 32 చోట్ల ఎముకలు విరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు మారుజోడు రాంబాబు, అంజన్‌రావు, దుమాల సుధాకర్, రంగారావు, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, జనగామ జిల్లాల అధ్యక్షులు హింగె శివాజీ, ఇంగ్లీ శివాజీ, వంచనగిరి వీరేశం, సోమ రాములు, మండల అధ్యక్షుడు హింగె బాబురావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకు సంఘీభావం

ఆరె కుల సంక్షేమ సంఘం ఆందోళనకు వైస్ ఎంపీపీ జాకిర్ అలీ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండు రాము, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, నాయకులు కూనాటి సునీల్, గండు సుదర్శన్, కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. దాడిని ఖండించారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. శివాజీని ఎమ్మెల్యే ఆస్పతిలో కలిసి మాట్లాడారు. దాడిపై అడిగి తెలుసుకున్నారు. శివాజీపై దాడిపై విచారం వ్యక్తం చేశారు. శివాజీకి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చికిత్సపై వైద్యులతో మాట్లాడారు. శివాజీకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

నిందితులను కఠినంగా శిక్షించాలి

శాయంపేట : ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు దుర్నాల రాజు ఓ పకటనలో డిమాండ్ చేశారు.

‘బలగం’ సందేశాత్మకం



కమలాపూర్ : ‘బలగం’ చలనచిత్రం సందేశాత్మకంగా ఉందని ఉప్పల్ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 2007–08 విద్యాసంవత్సర పూర్వ విద్యార్థులు, సర్పంచ్ దేవేందర్‌రావు ఆధ్వర్యంలో ఆ చిత్రాన్ని శనివారం రాత్రి ఉచితంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు శనిగరంలో ఉచిత ప్రదర్శన

మండలంలోని శనిగరంలో నేడు, రేపు (ఆది, సోమవారం) ‘బలగం’ చలన చిత్రాన్ని ప్రదర్శిస్తామని ఇంటెలిజెన్స్ సీఐ (హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్) పింగిళి ప్రశాంత్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబాలను ఐక్యం చేసే దిశగా తన స్వగ్రామమైన శనిగరంలో ‘బలగం’ సినిమా ప్రదర్శనతో అంకురార్పణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 2న కొత్త శనిగరంలోని రామాలయం వద్ద రాత్రి 7 గంటలకు, 3న పాత శనిగరంలో రాత్రి 7 గంటలకు సినిమాను ప్రదర్శిస్తామని వివరించారు. గ్రామ ప్రజలందరూ చలనచిత్రాన్ని వీక్షించాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు.

‘విభజన’ అమలులో కేంద్రం విఫలం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు

కమలాపూర్ : రాష్ట్ర విభజన చట్టంలోని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఇతర హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, ప్రజాపోరుయాత్ర కన్వీనర్ తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు విమర్శించారు. ఆ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర మండల కేంద్రానికి శనివారం చేరుకోగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని హితవు పలికారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, కాజీపేటలో రైల్వే పరిశ్రమ నెలకొల్పాలని, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేటాయించాలని, ఇతర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలను గాలికొదిలడంతోపాటు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న పాలకులకు రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈనెల 5న హనుమకొండలో తలపెట్టిన ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జనగాం జిల్లాల కార్యదర్శులు కర్రె భిక్షపతి, మేకల రవి, జేఎస్సార్.రెడ్డి, మల్లికార్జున్, రాజ్‌కుమార్, రాజిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, నాయకులు ఇసంపెల్లి శంకర్, కొలుగూరి బాలరాజు, గోలి మహేందర్ పాల్గొన్నారు.



యాత్రగా వస్తున్న శ్రీనివాస్‌రావు, తదితరులు

చిరుధాన్యాలతో ఆరోగ్యం మెరుగు



దామెర : మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ జాకిర్ అలీ



కమలాపూర్ : సర్టిఫికెట్ అందజేస్తున్న హెచ్‌ఎం



శాయంపేట : ప్రతిజ్ఞ చేస్తున్న టీచర్లు, మహిళలు

దామెర : ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యం మెరుగౌతుందని ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్ అలీ తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కోగిల్వాయి, దమ్మన్నపేట్ గ్రామాల్లో పోషణ్ అభియన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న బాలమృతంలో పిల్లలకు అవసరమైన పోషక విలువలు పుష్కలంగా ఉంటాయన్నారు. అనంతరం ఆహారంలో చిరుధాన్యాలు వినియోగిస్తామంటూ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, సూపర్‌వైజర్లు జంగం రాణి, పద్మావతి, ఎంపీటీసీ మౌనిక కిరణ్, సర్పంచ్ పుల్యాల రాణి రఘుపతిరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది వాణి, కోమల, జ్యోతి, వనజ పాల్గొన్నారు.

కమలాపూర్ : మండల కేంద్రంలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో కలిగే ప్రయోజనాలపై గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరర్భంగా టాకీస్ ఏరియా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పీడబ్ల్యూసీ.పవన్‌కుమార్ మాట్లాడారు. చిరుధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని తెలిపారు. అనంతరం తల్లులు, చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మౌటం పద్మకుమారి, పూర్ణిమ, రజిత, ఉపాధ్యాయురాలు సుప్రజ, ఏఎన్‌ఎం జమున, ఆయా ప్రమీల పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రోజీలిన్, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

‘రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి’

శాయంపేట : పరకాలలోని చలివాగు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కూలీల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీలతో ఆటోను కారు ఢీకొని ముగ్గురు మృతి చెందారని పేర్కొన్నారు.

పంట నష్టపరిహారం ఇప్పించాలని వినతి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న రైతులు, నాయకులు

ఐనవోలు : ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల జరిగిన పంటల నష్టానికి సంబంధించి పరిహారం ఇప్పించాలని కోరుతూ మండలంలోని నందనం గ్రామ రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు ఆయన నివాసంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడారు. వరితోపాటు పండ్ల తోటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. అధికారులతో సర్వే చేయించి అర్హులందరికీ పరిహారం అందేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, నాయకులు జున్న లవణ్‌కుమార్, మరుపట్ల దేవదాస్, రైతులు తాటికొండ శ్రీనివాస్, గోనెల చంద్రశేఖర్, లచ్చపతి, భిక్షపతి, ఫ్రాన్సిస్‌రెడ్డి, యాదగిరి, ఎల్లయ్య, రాములు, దూడయ్య తదితరులున్నారు.

రైతులకు పరిహారం ఇవ్వాలి



ధర్మసాగర్ : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



దామెరలో..

ధర్మసాగర్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు పుల్యాల రవీందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి పద్మకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. మొక్కజొన్నకు రూ.50 వేలు, వరికి రూ.60 వేలు, మామిడి తోటకు రూ.30 వేలు, కూరగాయలకు రూ.20 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి అమృతరావు, జిల్లా కార్యదర్శి దుస్సా రాములు, మండల అధ్యక్షుడు మిరాల అశోక్, 56వ డివిజన్ అధ్యక్షుడు కటకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వాణిజ్యేతర పంటలకు ఎకరాకు రూ.50 వేలు, వాణిజ్య పంటలకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ అనుబంధ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఏడీఏ రవీందర్, ఏఓ శ్రీనివాస్‌లకు మండల కేంద్రంలో శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం శ్రీరాంరెడ్డి మాట్లాడారు. ఇటీవల జరిగిన పంట నష్టానికి సంబంధించి అధికారులు అంచనా సరిగా వేయలేదన్నారు. పూర్తిస్థాయిలో అంచనా వేసి బాధితులందరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు గంకిడి బుచ్చిరెడ్డి, పరకాల నియోజకవర్గ కోకన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఎక్కలదేవి రమేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సండేసారి సంతోష్, కన్నె కొమురయ్య, బత్తిని సమ్మకొమురు, దామెరుప్పుల నాగరాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

‘రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారం’

ఐనవోలు : కాంగ్రెస్ మండల నాయకుడు సమ్మెట మహేందర్ రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారం చేస్తున్నారని రాంనగర్ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో శనివారం ఆయన మాట్లాడారు. సీతా రాముల కల్యాణం సందర్భంగా దేవతా మూర్తుల విగ్రహాలకు వివిధ రంగుల వస్త్రాలను కట్టారని చెప్పారు. పార్టీ కండువాలకు, దేవతా మూర్తులకు కట్టిన వస్త్రాలకు తేడా తెలియకుండా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణలను ఖండించారు. చిల్లర రాజకీయాలు చేస్తూ బురద జల్లే ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి దేవతా మూర్తుల విగ్రహాలతో ప్రదర్శన నిర్వహించారు.



దేవతామూర్తులతో గ్రామస్తులు, సర్పంచ్

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఆత్మకూరు : మండలంలోని అగ్రంపహాడ్‌లోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజ్‌కుమార్, అక్కంపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం గుజ్జుల రాంచంద్రం, కార్యదర్శి బుచ్చిరెడ్డి అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని కేజీబీవీలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులకు సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యాసంస్థల అధినేత్రి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి జన్మదినం సందర్భంగా స్వామి రామానంద తీర్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి శనివారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరీక్ష ప్రశాంతంగా రాయాలని, 10 జీపీఏ సాధించాలని సూచించారు.



విద్యార్థినికి పరీక్ష ప్యాడ్ అందజేస్తున్న మొగిలి

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

హసన్‌పర్తి: ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ తెలిపారు. నగరంలోని ఒకటవ డివిజన్ పలివేల్పులలో శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. ఆలయాభివృద్ధికి ఆర్థిక సహకారం అందించిన పలివేల్పులకు చెందిన గ్యాదరబోయిన పద్మ–రాజు దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చేరాలు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాదర్‌బాబా పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు

హసన్‌పర్తి: నగరంలోని రెండవ డివిజన్ వంగపహాడ్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.46 లక్షలు విడులయ్యాయి. ఈమేరకు ప్రొసీడింగ్ పత్రాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, మన బడి–మన బాధ్యత నియోజకవర్గ కన్వీనర్ దోమ కుమార్, నాయకులు బొక్క ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు డాక్టరేట్

కేయూ క్యాంపస్: మ్యాథ్స్ విభాగ పరిశోధకుడు అనుమల్ల సత్యనారాయణకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ‘రిలియబులిటీ అనాలసిస్ ఆఫ్ స్ట్రక్చరల్ మెంబర్స్ ఫర్ స్ట్రెంథ్ ఆఫ్ మెటీరియల్స్’ అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి తెలిపారు.

కిట్స్ ట్రోఫీ టోర్నమెంట్ ప్రారంభం

హసన్‌పర్తి: కిట్స్ పూర్వ విద్యారుల సహకారంతో రెండు రోజుల పాటు కొనసాగనున్న కిట్స్ ట్రోఫీ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సుమారు రెండు వందల మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ చదువు ఎంత అవసరమో.. ఆటలు కూడా అంతే అవసరమని వివరించారు. కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల ఏఓ డాక్టర్ రమేష్‌రెడ్డి, డీసీపీ సంజీవ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాకరాచారి, ప్రొఫెసర్ వెంకటస్వామి, ప్రొఫెసర్ మహేష్, ప్రొఫెసర్ నాగరాజు, స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు సౌమ్యరాజ్, ఐశ్వర్య, విద్యార్థి ప్రతినిధులు జగన్మోహన్‌రెడ్డి, జయంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి

13న ‘ఆయురాన్వేషణ’ సెమినార్



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైద్యులు, తదితరులు

కాశిబుగ్గ: తెలంగాణ జిజ్ఞాస ఆయుర్వేద విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13న హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవన్‌లో ఆయురాన్వేషణ సెమినార్ నిర్వహించనున్నట్లు జిజ్ఞాస జాతీయ కో కన్వీనర్ డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈమేరకు వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహనచారి చేతుల మీదుగా సెమినార్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ సెమినార్‌కు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఆయుర్వేద వైద్య నిపుణులు హాజరవుతున్నారని తెలిపారు. ఆయుర్వేద వైద్యులు, విద్యార్థులు పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, వైద్యులు శిరీష, కేదారి, తదితరులు పాల్గొన్నారు.

‘కులగణన ఉద్యమంలో పాల్గొనండి’

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనలో బీసీలను కూడా గణించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఉద్యమంలో బీసీలు భాగస్వాములు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్‌లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్‌యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీల జనగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 3, 4 తేదీల్లో ఢిల్లీలో చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రొఫెషనల్ కోర్సు చదువుతున్న బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న బీసీల ఆత్మగౌరవ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు శివానంద, నాయకులు ఆకుల విజయ, హైమావతి, సరస్వతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.